క్లుప్తంగా

రేపు వైద్య శిబిరం

చాపాడు: మండల పరిధిలోని టీఓపల్లె, పెద్దగు రువళూరు గ్రామాలలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించను న్నట్లు వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. ఆయా గ్రామాలలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ గ్రామాల్లోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసర మైన మందులను పంపిణీ చేయనున్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షుడు వెంకటసుబ్రమణ్యంను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

పోరుమామిళ్ల: పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వ రస్వామి దేవస్థాన నూతన కమిటీ అధ్యక్షుడిగా చాటకొండు వెంకట సుబ్రమణ్యం (రత్న) ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్య దర్శిగా విశ్వనాధుల జనార్దన్‌శెట్టి, కోశాధికా రిగా పొట్టి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన సర్వసభ్యసమావేశంలో ఉపాధ్యక్షులుగా విశ్వనాధుల వెంకటేశ్వర్లు, వల్లం పిచ్చయ్యలతో సహా 7 మంది కార్యవర్గ సభ్యులు, మరో పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

వేపకాయలకు గిరాకీ



వేపకాయలు ఏరుకుంటున్న మహిళలు

రాజుపాలెం: ఖరీఫ్ సీజన్‌లో వేపకాయల విని యోగం పెరుగుతోంది. దీంతో వేపకాయలకు గిరాకీ పెరుగుతోంది. కొన్ని గ్రామాల్లోని మహి ళలు వేప కాయలను సేకరిస్తూ వాటిని అమ్ము కుంటూ జీవనం చేస్తున్నారు. గత కొన్ని రోజు లుగా అడపాదడపా వర్షాలు పడటంతో వ్యవసాయ పనులు లేకపోవడంతో వేపకాయ లను సేకరించుకుంటున్నామని తెలిపారు. డబ్బా రూ.150 చొప్పున వాటిని విక్రయిస్తు న్నామని తెలిపారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాల



పోలేరమ్మ మూల విరాట్

అట్లూరు: మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం లో వెలసిన పోలేరమ్మ తల్లి తిరునాల వైభవం గా నిర్వహించారు. శనివారం బియ్యపు కొల తతో మొదలైన తిరుణాల శనివారం రాత్రికి సిద్ధాఘతి నిర్వహించారు. అనంతరం పోలే రమ్మ గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ముగిసిన గంగమ్మ తిరునాల

మైదుకూరు : మండలంలోని శివపురంలో గ్రామ దేవత గంగమ్మతల్లి తిరునాల ఆదివా రంతో ముగిసింది. రెండో రోజు ఆదివారం ఆలయంలోని గంగమ్మ తల్లి మూల విరాట్‌కు విశేష అలంకారం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. మధ్యాహ్నం బండలాగుడు పోటీలు నిర్వహించి వృషభరాజముల యజమానులు ఐదుగురికి బహుమతులు అందజేశారు.

ఏపీఎండీసీ డైరెక్టర్ రాజీనామా

అట్లూరు: రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి ఆదివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరే షన్ చైర్‌పర్సన్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌కు పంపి నట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమకు పదవి ముఖ్యం కాదని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కోసం పనిచేస్తామని ప్రకటిం చారు. కూటమి అధికారంలోకి రావడంతో తమ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

అనుమతి లేని పాఠశాలలను మూసేయాలి

పోరుమామిళ్ల: ప్రభుత్వ అనుమతి లేని పాఠశా లలను మూసేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అభిలాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను వేలాది రూపాయలకు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మానసిక వేధనకు గురిచే స్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలని అభిలాష్ డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టేలా అధికారులు చర్య తీసుకోవా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస తుల మెరుగుకు కృషి చేయాలని కోరారు.

గండిలో ఎమ్మెల్యే

చక్రాయపేట : గండి క్షేత్రంలో వెలసిన వీరాంజ నేయస్వామిని ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన, ఉప ప్రధాన, ముఖ్య అర్చకులు కేసరి, రాజారమేష్, రాజగోపాలా చార్యులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతించి ప్రత్యేకంగా పూజలు చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కనులు దోచే కలువ పూలు



పచ్చగా పరుచుకున్న ఆకులు.. వాటిపై రాలిన ముత్యాలాంటి నీటి బిందువులు. నీటి నుంచి నిటారుగా నిలిచిన కాండంపై సిగ్గులోలికే మొగ్గలు, విప్పారిన పుష్పాలు. అలాంటి ఇలాంటి పూలు కాదు దేవతా పుష్పాలు. ఆ పూలు.. తామరలు. చూప రులను ఆకట్టుకునే అందం వాటి సొంతం. పూలంటే సున్నితం.. తామర పూలు మరీ సున్నితం. ఇది జాతీయ పుష్పం కూడా. మండల పరిధిలోని అనంతరాజుపురం పంచాయతీ లక్ష్మీపాలెం గ్రామంలో ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వెనుకభాగంలో తామర మడుగులో తామర పుష్పాలు కనువిందు చేస్తున్నాయి. 16వ శతాబ్దంలో మట్లిరాజులు వేంకటేశ్వ రస్వామి ఆలయాన్ని నిర్మించిన సమయం లోనే ఈ మడుగును కూడా తవ్వించారు. ఇక్కడ పూచే తామర పుష్పాలను అప్పట్లో స్వామి వారికి సమర్పించి పూజలు నిర్వ హించేవారు. చుట్టుపక్కల గ్రామాల్లో అనేక కుంటలు, మడుగులు ఉన్నప్పటికీ కేవలం ఇక్కడ మాత్రమే తామర పుష్పాలు పూయడం గమనార్హం.

– బద్వేలు అర్బన్



లక్ష్మీపాలెంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కనువిందు చేస్తున్న తామర పుష్పాలు

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల: బక్రీద్ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వారు మాట్లా డుతూ సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరారు. బక్రీద్ అంటేనే త్యాగమని, దేవుని స్మరణతో, అందరూ సేవాభావం కలిగి ఉండాలని దేవున్ని కోరుతున్నామన్నారు.

బక్రీద్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రొద్దుటూరు కల్చరల్ : బక్రీద్ పర్వదినాన్ని పురస్క రించుకుని స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈద్గా వద్ద చలువ పందిళ్ల ఏర్పాటు చేయడంతో పాటు నీటి సౌకర్యం కల్పిం చారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ముస్లింలు ఈద్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ సందర్భంగా కొర్రపాడు రోడ్డులో పోలీసులు ట్రాఫిక్ నియంత్రించనున్నారు. పట్టణంలోని మసీ దుల వద్ద సున్నం చల్లారు. ఈద్గా మైదానంలో ముస్లిం లు ప్రార్థనలు చేసుకునేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సి పల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు.

ఆకర్షిస్తున్న స్వాగత తోరణం



టంగుటూరు జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం

రాజుపాళెం : గ్రామాల్లో విశిష్ట కలిగిన ఆలయాల దేవతా మూర్తులతో స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేయడం అక్కడక్కడా చూస్తుంటాం. ఆదే తరహాలోనే కడప–కర్నూలు జాతీయ రహదా రి–40 పక్కనే రాజుపాళెం మండలంలోని టంగు టూరు మెట్ట వద్ద ఈ స్వాగత తోరణాన్ని రంగురం గులతో నిర్మించారు. గ్రామ కావలి సంఘానికి సం బంధించిన నిధులతో నిర్మించిన ఈ తోరణం చూపరులను ఆకట్టుకుంటోంది. ఈ రహదారి గుం డా వెళ్లే వాహనదారులకు, ప్రజలకు ఆహ్వానం పలి కేటట్లుగా తీర్చిదిద్దారు. ఆ గ్రామంలో పురాతన ఆలయాల్లో ఒకటైన సోమేశ్వర స్వామి సతీసమేతం గా, మదన గోపాల స్వామి, వినాయకుడు విగ్రహ మూర్తులను తోరణం పైభాగాన, తోరణానికి సం బంధించి ఇరువైపులా ఉన్న స్తంభాలకు అక్కడ నుంచి వచ్చే వారికి స్వాగతం పలికే విధంగా మహిళా మూర్తుల బొమ్మలను ఏర్పాటు చేశారు. ఆ తోరణానికి లైట్లు వేయడంతో రాత్రి సమయంలో ఎంతో అందంగా కనిపిస్తుంది.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



విద్యార్థులను అభినందిస్తున్న నాయకులు, అధికారులు

బద్వేలు అర్బన్ : కష్టపడి చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైవీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్నసుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వై.గోపాలస్వామి పేర్కొన్నారు. బీసీ బాలుర వసతిగృహంలో పది పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆదివారం బీసీ వసతిగృహంలో పూలే ఆశయసాధన సమితి చైర్మన్ బి.గురుమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశ యాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదని, ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే విద్యార్థుల విజ యానికి కారణమైన హాస్టల్ వార్డెన్ ప్రసాద్‌ను సన్మానించారు. మండల విద్యాశాఖాధికారి చెన్నయ్య, శ్రీరామ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శ్రీరామరాజు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు సుబ్బరాయుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమ ణయాదవ్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, పట్టణ అభివృద్ధి కన్వీనర్ నానబాలవెం కటేశ్వర్లు, ఆవాజ్ పట్టణ అధ్యక్షులు సత్తార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వర్‌బాషా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

సింహాద్రిపురం : సింహాద్రిపురం నుంచి వెలిదండ్ల గ్రామం మీదుగా తిరిగే ఆర్టీసీ బస్సును పునరుద్ధ రించాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. గతంలో ఈ రూట్‌లో విద్యార్థులకు మాత్రమే ఆర్టీసీ బస్సు తిరిగేది. కానీ మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను విన్నవించుకోవడంతో అప్పట్లో సెటిల్ బస్సును తిప్పేవారు. అయితే ప్రస్తుతం ఉన్నఫలంగా ఆ బస్సు సర్వీసును ఆపేశారు. దీంతో ప్రజలు విధిలేని పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయి స్తున్నారు. విద్యార్థులు కూడా ఈనెల 13 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బస్సులు లేక అగచాట్లు పడుతున్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు విద్యార్థులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సును పునరుద్ధరించాలని కోరుతున్నారు.

సంస్కృతి, సంప్రదాయాల సమాహారం శిల్పారామం

పులివెందుల టౌన్ : సంస్కృతి సంప్రదాయాల సమాహారం శిల్పారామమని శిల్పారామం పరిపా లన అధికారి సుధాకర్ అన్నారు. బక్రీద్ పండుగను పురష్కరించుకుని సోమవారం సాయంత్రం శిల్పా రామంలో సూర్యడ్యాన్స్ అకాడమి, మదనపల్లి మాస్టర్ సూర్య వారి చిన్నారులచే క్లాసికల్, జాన పద, వెస్టర్న్, తదితర నృత్య ప్రదర్శనలు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే డాక్టర్ వైఎ స్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో బక్రీదు పండుగను పురష్కరించుకుని కిషోర్ డ్యాన్స్ అకాడమి, కడప మాస్టర్ కిషోర్ వారి చిన్నారులచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ నృత్యప్రదర్శనలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.

'ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలి'

కడప ఎడ్యుకేషన్ : ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల కొమ్ము కాస్తూ, ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీలో అక్రమాలకు పాల్పడిన ఆర్‌జేడీ, డీఈఓ రాఘవరెడ్డి, అనురాధపై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయల సీమ విద్యార్థి యువజన సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డీఎం ఓబులేసు కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా జీవో నంబర్ 142 ప్రకారం ప్రైవేటు, కార్పొ రేట్ విద్యాసంస్థలు నడపకపోయినా, ఇష్టారాజ్యంగా ఒకచోట అనుమతి ఉంటే మరోచోట యథేచ్ఛగా విద్యాసంస్థలను నడుతున్నారన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులోజోగుతు న్నారని అన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.

జీఓ 117ను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌సుందర్‌రెడ్డి

పోరుమామిళ్ల: ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసిన జీఓ 117ను వెంటనే రద్దు చేసి ప్రాథమిక పాఠశా లలను బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జోనల్ కార్యవర్గ సమావే శంలో ఆయన మాట్లాడుతూ 117 జీఓ వలన విద్యావ్యవస్థ అస్తవ్యవస్థంగా, గందరగోళంగా తయారయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగిం చాలని కోరారు. సీబీఎస్ఈ, ఐబీ సిలబస్‌ను ఉపసంహరించాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాల లకు ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామోపాధ్యా యుడు పోస్టులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఏపీటీఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సి లర్లు కృష్ణారెడ్డి, గురయ్య, భాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపా ధ్యక్షులు బాలజోజి, అబ్దుల్‌సత్తార్, జిల్లా కార్యద ర్శులు రామ్‌భూపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ్మోహ న్‌రెడ్డి, ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ అవినీతిపై విచారణ జరిపించాలి

జమ్మలమడుగు : ఎన్నికలకు సంబంధించిన నిధుల గోల్‌మాల్ విషయంలో తహసీల్దార్ కరుణాకర్, డిటీ వేణుగోపాల్‌లపై విచారణ జరిపించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సం దర్భంగా ఎన్నికల కమిషనర్ కోటి ఆరవైరెండు లక్షల రూపాయల నిధులు కేటాయించింది. ఆ నిధులను ఎన్నికల విధులను నిర్వహించిన రెవెన్యూ ఉద్యోగు లైన వీఆర్ఏ, వీఆర్వోలతోపాటు ఇతర ఉద్యోగులకు ఇతర ఖర్చులకు ఖర్చుచేయవలసి ఉంది. అయితే తహసీల్దార్, డిటీలు ఎన్నికల విధులను నిర్వహించిన ఉద్యోగులకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. వీఆర్ఏ, వీఆర్వోలకు నిబంధనల ప్రకారం ఇవ్వవలసిన డబ్బు లను ఏమాత్రం ఇవ్వకుండా వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం శోచనీయం అన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీలో గోల్‌మాల్?



ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు

పులివెందుల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి విద్యార్థులకు అందజేయాలనే సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను, నోట్‌బుక్స్‌ను అన్ని జిల్లాలకు అక్కడి నుంచి మండల కేంద్రాలకు అంద జేయడం జరిగింది. మండల కేంద్రంగా ఎంఈఓల ఆధ్వర్యంలో ఆయా మండలాల్లోని పాఠశాలలకు పుస్తకాలు అందించడం జరిగింది. అయితే పులివెం దుల మండల కేంద్రంలో ఎంఈఓ–2గా ఉన్న రామానాయుడు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ జరగాల్సి ఉంది. అయితే ఈ పంపిణీ వ్యవహారంలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు సమాచారం. విద్యార్థులకు అందజేయాల్సిన దాదాపు 2వేల నోట్ బుక్స్ మాయమైనట్లు తెలుస్తోంది. గీతల నోట్‌బుక్స్ 891, గీతలులేని నోట్‌బుక్స్ 1176, బ్రాడ్‌బుక్స్ 99, గ్రాఫ్‌బుక్స్ 11 మాయమైనట్లు సమాచారం. పాఠ్యపుస్తకాలను స్థానిక అహోబిలా పురం ప్రభుత్వ పాఠశాలలో భద్రపరచి అక్కడి నుం చి ఎంఈఓ రామానాయుడు సంబంధిత పాఠశా లల హెడ్‌మాస్టర్లకు పంపిణీ చేశారు. అయితే దాదాపు 2వేల పుస్తకాలు మాయమవడం చర్చనీ యాంశమైంది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. పుస్తకాలు మాయంకావడంతో ఎంఈఓ హస్తమున్నట్లు పలు వురు చర్చించుకుంటున్నారు. పేద విద్యార్థుల పాఠ్య పుస్తకాల విషయంలో అధికారులు ఇలా వ్యవహరిం చడంపై పలువురు విమర్శలు చేయడం జరిగింది. దీనిపై ఎంఈఓ రామానాయుడును వివరణ కోరగా పాఠ్యపుస్తకాలు మిస్ అయిన విషయం వాస్తవమేన ని, అన్ని పాఠశాలల్లో ఇచ్చిన పుస్తకాలను సరి చూసుకుని రికవరీ చేయడం జరుగుతుందన్నారు.

సమాజంలో తండ్రి పాత్ర అమోఘం



వెంకటరెడ్డి సత్కారిస్తున్న ఇంటాక్ సభ్యులు


కడప కల్చరల్: భారతీయ సమాజంలో కుటుంబం, అందులో తండ్రి పాత్ర అమోఘమైనదని ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ ఫాదర్స్‌డేను పురస్కరించుకుని ఆదివారం శతాధిక వృద్ధుడైన చప్పిడి వెంకటరెడ్డిని పట్టు కండువాతో సత్కరించారు. కుటుంబంలో తన కంటే కుమారుడే ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రతి తండ్రి కోరుకుంటాడని, పిల్లలకు ఏ కష్టం రానీయ కుండా చూసుకుంటారన్నారు. అలాగే వెంకటరెడ్డి కూడా తన కుమారుడిని డీఎస్పీగా తీర్చిదిద్దార న్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని అదే స్ఫూర్తితో ఆయన కుటుంబంలోని ఇతర వ్యక్తులం తా ఉన్నత స్థాయికి ఎదిగారని, తమ పిల్లలను కూడా ఉత్తమమైన బాటలో వెళ్లేలా తీర్చిదిద్దు తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆది రవికు మార్, రిటైర్డ్ డీఎస్పీ రాజశేఖర్‌రెడ్డి, ఇంటాక్ సభ్యులు కొండూరు జనార్దన్‌రాజు పాల్గొన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీతలకు అభినందనలు

కడప కల్చరల్ : కేంద్రసాహిత్య అకాడమి–2024 ప్రక టించిన పురస్కారాలు పొందిన పి.చంద్రశేఖర్ ఆజాద్, రమేష్ నాయక్ కార్తీక్‌లకు సీపీ బ్రౌన్ బాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. చంద్రశేఖర్ ఆజాద్ రచించిన 'మాయాలోకం'బాలల కథా సం పుటికి అకాడమీ బాలసాహిత్యంలో పురస్కారం ప్రక టించిందని, రమేష్ నాయక్ కార్తీక్ రచించిన కథల సం పుటి 'ఢావ్లో' కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పుర స్కారం లభించిందన్నారు. ఈ సందర్భంగా వారు రచించిన పుస్తకాలను ప్రస్తావించారు. అలాగే బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ గోపాలకృష్ణ, గ్రంథా లయ అభినందనలు తెలియజేశారు.

పాఠశాలలకు చేరిన స్టూడెంట్ కిట్లు

- విద్యాకానుక కిట్ల పంపిణీకి అధికారుల కసరత్తు
- పాఠశాలలకు చేరిన పుస్తకాలు
- ప్రభుత్వ బడుల్లో చదివేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులు



ఆకులనారాయణపల్లె ఎంపీపీ పాఠశాలకు చేరిన విద్యాకానుక కిట్లు

కాశినాయన : ఒకప్పుడు చదువు'కొనాలంటే' ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలే దిక్కు అన్నట్లుగా ఉండేది. సర్కారు బడులంటే విద్యా ప్రమాణాలు సక్రమంగా ఉండేవి కావని తల్లిదండ్రుల నమ్మకం. అప్పట్లో పిల్లలకు స్కూళ్లల్లో కనీస సౌకర్యాలు ఉండేవి కావు. విరిగిన బెంచీలు, అరిగిన బ్లాక్‌బో ర్డులు, వచ్చామా, వెళ్లామా అన్నట్లుగా ఉండే ఉపాధ్యా యుల తీరు, పాఠాలు అర్థం కాక తేలగా చూసే విద్యార్థుల చూపులు ఇవి ఒకప్పటి ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి. ఇప్పుడు సీన్ అంతా రివర్స్ అయింది. విద్యావ్యవస్థలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులకు సర్కారు బడులు కార్పొరేట్ విద్యాసంస్థలను మించిపోయాయి. పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలతో పాటు విద్యా ప్రమాణాలలోను ఉన్నతమైన ఫలితాలు సాధిం చారు. ఈ నేపథ్యంలో అదే ఒరవడిని ఈ ఏడాది కూడా కొన సాగించేందుకు అధికార యంత్రాంగం విద్యార్థులకు విద్యాకానుకలతో స్వాగతం పలుకుతున్నారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే సమసమాజం ఏర్పడుతుందని నమ్మిన గత ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. నాడు–నేడు పేరిట ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలే మారిపోయాయి. గత పదే ళ్లుగా బడి తెరిచిన రోజే విద్యాకానుక పేరుతో ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు, షూలు, బెల్టులు అందిం చింది. దీంతో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరిక కూడా గణ నీయంగా పెరిగింది.

త్వరలో పంపిణీ

విద్యార్థుల కోసం 2024–25 విద్యా సంవత్సరానికి సంబం ధించి పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు మండల విద్యావన రుల కేంద్రం నుంచి అన్ని పాఠశాలలకు చేరాయి. ఒకటి, రెండు రోజుల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యా ర్థులకు అందజేయనున్నారు.

పిల్లల చేరికపై ప్రత్యేక దృష్టి

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని 1వ తరగతిలో చేర్పి స్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ప్రభుత్వం బడుల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది.